ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

మంగళవారం 8-7-2025 పేజీలు : 12






**తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగణ్ యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియోల ఏర్పాటుకు సంసిద్ధత**

ఢిల్లీ: తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో ఏర్పాటుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగణ్ విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అధికారిక నివాసంలో అజయ్

4లో...

# వనమే మనం- మనమే వనం

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వన మహోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




హైదరాబాద్, జులై 7(విజన్ ఆంధ్ర) : రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం-2025 కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు ఉన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను సిఎం సందర్శించారు. అదే విధంగా యూనివర్సిటీ ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వన మహోత్సవం-2025ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వనమే మనం-మనమే వనం అని పెద్దలు చెప్పారని అన్నారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని

3లో...

### భారత సేవా సంఘం సౌజన్యంతో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ

11లో...

### చర్లగూడ బ్రిడ్జిని పూర్తి చేయాలి..

- మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు

11లో...

### విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు

న్యూ గీతాంజలి, కాకతీయ మెమోరియల్ స్కూల్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య





12లో...

### సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



10లో...

### ఆశ్రమంలో ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

-తబిత ఆశ్రమానికి క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత.

-బిజేపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి.

11లో...

## ప్రాథమిక వ్యవసాయ సంఘం సేవలను రైతులు



! ప్రాథమిక వ్యవసాయ సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి !!

- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి.
- ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది.
- షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్.
- చేగుర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం గోదాం నిర్మాణానికి భూమిపూజ.
- హాజరైన జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి.

2లో...

### విఠలేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జులై 07:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా



5లో...

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన 'శివాంజలి'



స్టేషన్ ఘన్ పూర్, జూలై 7 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన బోసు శివాంజలి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుంది. మండల కేంద్రానికి చెందిన బోసు విజయ-సాంబశివరాజు కు శివాంజలి మూడవ కూతురు. ఇటీవల నిర్వహించిన పదవతరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు శివాంజలిని అభినందించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికకావడం పట్ల హెచ్ ఎం.సంపత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సీటు సాధించడంలో సహకరించిన తల్లిదండ్రులు, హెచ్ఎం, ఉపాధ్యాయులకు శివాంజలి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# జూలై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

నర్సాపూర్ 7జులై (విజన్ఆంధ్ర) : నియోజకవర్గంలోని హత్నూర మండల పారిశ్రామిక ప్రాంతాల్లో నిరసనలు జులై 9న సమ్మె లో పాల్గొందాం మోడీకి గుణపాఠం చెబుదాం 4 లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు మరో పోరాటం సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు. మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ గా తెచ్చి పెట్టుబడుదాలకు అనుకూలంగా నిర్ణయాలు చేసిందన్నారు పరిశ్రమల్లో ఉత్పత్తి చేస్తున్న కార్మికుల హక్కుల హరించి లాభాల కోసం ఆలోచించే పెట్టుబడిదారుల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికులకు సమ్మె చేసే హక్కు, యూనియన్ పెట్టుకునే హక్కు, పని 8 గం కు12 గంటలకు పెంపు, సామాజిక భద్రత అంశాలు పోయే ప్రమాదం ఉందని అన్నారు. 100 సంవత్సరాల క్రితం జరిగిన కార్మిక వర్గ పోరాటంతోనే ఈ హక్కులు సాధించుకున్నామని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హరిస్తుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్మిక వర్గానికి నష్టం చేసే నాలుగు లేబర్ కోర్స్ రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ లేబర్ కోర్స్ రద్దు కోసం జరిగే జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జిల్లా మండల కేంద్రాలు పారిశ్రామిక




ప్రాంతాల్లో కార్మిక వర్గం స్వచ్ఛందంగా సమ్మె, నిరసనలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు మంగా,హత్నూర మండల నాయకులు శేఖర్, మారుతి రాజు. కిరణ్. షబ్బీర్, శ్రీరాములు నర్సింహులు శ్రీనివాస్ యాదగిరి వెంకటయ్య రాజు బాలరాజ్ బిక్షపతి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం....

**- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




పెద్దపల్లి జూలై -07( విజన్ ఆంధ్ర) రానున్న 3 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో జూలై 7 నుంచి జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పని గంటల పెంపు జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలి

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**

నర్సాపూర్, జులై 7:(విజన్ ఆంధ్ర డివిజన్ ప్రతినిధి) పని గంటల పెంపు జీవో నెంబర్ 282 రద్దు చేయాలని నర్సాపూర్ లో జీవో నంబర్ తో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దుకాణములు మరియు స్థాపనాల చట్టం 1988లో సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై 5న జీవో నెంబర్ 282ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దీని ద్వారా 10 దినాన్ని చట్టబద్ధం చేసిందని అన్నారు. ఈ జీవో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు లాభాల కోసమే ఉద్దేశించబడిందని అన్నారు. ఈ జీవో అమలు అయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అయిన మండిపడ్డారు. జీవోలో 10 గంటల పని దినం అని చెబుతూ వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నది. అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలకు మించకుండా ఉ ఒడాలని తెలిపిందనీ అన్నారు. ఈ జీవో ద్వారా సులభతర వ్యాపారులకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్న తప్ప



కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలకు చేకూర్చదని అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి అమలు చేస్తున్న సందర్భంలో లేబర్ కోడ్ లో ప్రతిపాదించిన పది గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని లేకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాఘభూషణం, గోవర్ధన్, యాదగిరి, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సంఘం సేవలను రైతులు

చిత్తూరు, జూలై 05 ( విజన్ ఆంధ్ర ) ఈ దినం అనగా 04-07-2025 వ తేదీన 20-07-2020 వ తేదీన సోమల మండలం, చింతలవారి పల్లి గ్రామంలో నివాసముంటున్న ముద్దాయి రామకృష్ణ అదే గ్రామానికి చెందిన 10 సంవత్సరాల బాలికను రేప్ చేసిన కేసులో ముద్దాయి రామకృష్ణ కు 20 సం.ల జైలు శిక్ష విధించిన చిత్తూరు పోక్సో కోర్ట్ జడ్జ్ ఎన్.శంకర్ రావు

కేసు వివరాలు :

చిత్తూరు జిల్లా, సోమల మండలంలోని చింతలవారిపల్లి గ్రామానికి చెందిన అంజప్ప తన కుటుంబంతో నివాసముంటున్నాడు. అదే గ్రామానికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి కూడా అక్కడే నివసించేవాడు.

2020 జూలై 20వ తేదీ మధ్యాహ్న సమయంలో, ముద్దాయి రామకృష్ణ మద్యం సేవించి ఇంటికి తిరుగుపోతుండగా, అంజప్ప ఇంటి ముందు ఆడుకుంటున్న అంజప్ప కుమార్తెను చూసి, తాను కోరిక తీర్చుకోవాలని ఉద్దేశంతో మోసపూరిత మాటలతో ఆమెను ప్రేరేపించి, పక్కనే ఉన్న శిథిలమైన ఇంట్లోకి తీసుకెళ్లాడు. బాలిక ప్రతిఘటించగా ఆమెను బెదిరించి, ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు.

2020 జూలై 21వ తేదీన బాలిక తన చెల్లికి జరిగిన విషయం చెప్పగా, ఆమె తల్లి దానిని తెలుసుకుని తన కుమార్తెను పరిశీలించగా, శరీరంపై గాయాలు మరియు వాపులు కనిపించాయి. దీనిపై అదే రోజు ఆ బాలిక తల్లి సోమల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అప్పటి సోమల ఎస్ఐ లక్ష్మీకాంత్ సీర్.నెంబర్ . 96-2020 యు/%వఎ. 342, 376 (2) (ఐ%), 506 ఐపీసీ, %ావఎ%. 6 ఆర్ /డబల్యూ 5 (ఎం) అఫ్ పోకసో యాక్ట్ :-2012. కింద కేసు నమోదు చేసి బాలికను పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి పంపడం జరిగింది. అప్పటి దిశా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ బాబుప్రసాద్ దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, నేరం జరిగిన సమయంలో బాధిత చిన్నారి ధరించిన వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో నిందితుడిని 24-07-2020 న మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో సదుం - సోమల రోడ్డుపై, సూరయ్యగారిపల్లి బస్టాప్ వద్ద, సోమల మండలంలోని ఎస్.నదింపల్లి గ్రామ సరిహద్దులో అరెస్ట్ చేశారు. నిందితుడు నేరం సమయంలో ధరించినట్లు చెప్పిన వస్త్రాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది.

దర్యాప్తు అనంతరం, ఈ రోజు 04-07-2025 న చిత్తూరు జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టులో కేసు విచారణ ముగిసి ఈరోజు తీర్పును ప్రకటించిన న్యాయమూర్తి %శ్రీ% ఎన్.శంకర్ రావు, చిన్నారిని రేప్ చేసిన నేరాన్ని నిరూపించిన ఆధారాలపై ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000/- జరిమానా విధించారు.

ముద్దాయి వివరాలు:

అమ్మెల్ల రామకృష్ణ, వయస్సు : 46 సం.లు, తండ్రి పేరు : లేట్ ఓబయ్య, చిరునామా: చింతలవారిపల్లి గ్రామం, సోమల మండలం, చిత్తూరు జిల్లా.

సదరు కేసులో ముద్దాయికి శిక్ష పడుటకు కృషి చేసి, విచారణ సమయములో ప్రత్యక చొరవ చూపి సాక్షులను కోర్ట్ నందు ప్రవేశ పెట్టిన అప్పటి దిశా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ బాబుప్రసాద్, పలమనేరు డి.ఎస్పీ దేగల ప్రభాకర్, చౌడేపల్లి ఇన్స్పెక్టర్ ఎం. రామ్ భూపాల్, సోమల ఎస్.ఐ. కె.శివశంకర, స్పెషల్ పి.పి శ్రీమతి మోహన కుమారి, కోర్టుకు సాక్షాలను సకాలంలో హాజరు పరచిన కోర్ట్ కానిస్టేబుల్ విజయ్ ప్రసాద్, రామచంద్రయ్య, మరియు కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మరియు వారి సిబ్బందిని చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, జూలై-07( విజన్ ఆంధ్ర) అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం, కొదురుపాక గ్రామానికి చెందిన మచ్చ రాములు సర్వే నెంబర్ 803 ఏ లో 11 గుంటల భూమి, సర్వే నెంబర్ 815 ఏదో 3 గుంటలో భూమి గల్లంతు అయిందని, భూ భారతిలో సర్వే చేయించి న్యాయపరంగా కొత్త పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగాతహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కోండా రాజమ్మ సింగరేణి భూసేకరణ క్రింద తీసుకున్న నాలుగు గంటల భూమి లో 2 గుంటల కు మాత్రమే పరిహారం అందించారని, మరో 2 గుంటల భూమికి పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు




స్టేషన్ ఘన్ పూర్, జులై 7 (విజన్ ఆంధ్ర): ఎమ్ఆర్ పిఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ సారథి మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మండలంలోని తాటికొండలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మారపాక సంపత్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటిసి మారపాక రవి హాజరై ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్, మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షుడు మారపాక నాగరాజు, ప్రధాన కార్యదర్శి రామచందర్, మారీ ప్రతినిధి బొంకూరి యాదగిరి, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మారపాక నాగరాజు, ఉపాధ్యక్షుడు మారపాక ఎల్లస్వామి, అనంతపురం ఈశ్వర్, కార్యదర్శి మారపాక సుధాకర్, సహాయ కార్యదర్శి మారపాక బాబు, కార్యవర్గ సభ్యులు ప్రమోద్, యాదగిరి, యాకయ్య, మారపాక (ఎన్టీఆర్) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వనమే మనం- మనమే వనం

ప్రధాని పిలుపునిచ్చారు.అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటండి .ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటండి మీ పిల్లల్లాగే వాటిని సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుంది మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించాం. ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు.. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశాం హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరండి . ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలు అందించాం. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నాం,ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నాం త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోంది,వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఆదర్శప్రాయమైనది

- సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి ఆధ్వర్యంలో.
- ఇటీవల నియామకమైన క్షత్రియ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం..

ఆర్మూర్, జూలై07:( విజన్ ఆంధ్ర ) ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఆదర్శవంతమైనదని మిత్రమండలి సభ్యులు ఖాందేష్ శ్రీనివాస్, గుజరాతి నివేదన్, ప్రవీణ్ పవార్, డీజే దయానంద్ అన్నారు. ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలోని ఖాందేశ్ కాంప్లెక్స్ లో ఆదివారం ఇటీవల నియామకమైన క్షత్రియ సమాజ్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ క్షత్రియ కులస్తులైన యువతీ యువకులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమించబడడం అభినందనీయమన్నారు. క్షత్రియ విద్యార్థులు, యువకులు వీరిని ఆదర్శంగా9 తీసుకొని కష్టపడి చదివి ర్యాంకులు సాధించి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. వీరు ప్రభుత్వ9 ఉపాధ్యాయులుగా నియమించబడడం క్షత్రియ సమాజంలోని వారందరికీ గర్వకారణం అన్నారు. అనంతరం నీట్ లో జాతీయస్థాయి ర్యాంకు సాధించిన పవార్ కృపా నక్షత్రతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకమైన విశ్వనాథ్ రాజరాజేశ్వరి, కర్తన్ అఖిల, బోబిడే నాగశ్రీ, ఘటడి గీత, చౌల్ శ్రీనివాస్ (చంటి), వాగ్లే దినేష్, ఖోడె శ్రీనివాస్, గటడి రామకృష్ణ,




హజారి జగన్నాథ్ లను పూలమాలలు, శాలువా, మెమెంటో లతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంగీత ఖాందేశ్, లోటస్ పాఠశాల కరస్పాండెంట్ పవార్ అంబిక, మిత్రమండలి సభ్యులు జెస్సు ఆనంద్, సాత్ పుతే శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, షికారి రాజు, బొచ్కర్ వేణు, బారడ్ ప్రవీణ్, సంతని విజయ్, గట్టడి రాజేష్, అల్జాపూర్ రాజేష్, హజారి ఆనంద్, పాల్గొన్నారు.

# శాంతాబాయి కుటుంబానికి తోడ్పాటు

### వృద్ధురాలి దైన్య స్థితిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### సీ.ఎం ఆదేశాల మేరకు సహాయ సహకారాలు అందించేలా ఏర్పాట్లు

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

నిజామాబాద్, జూలై 07 : ( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన 81 సంవత్సరాల వృద్ధురాలు సబ్బని శాంతాబాయి, ఆమె ముగ్గురు కుమారులు చంద్రమోహన్, హరిచరణ్, సాయిరాంలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి వారు కోరిన రీతిలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పుట్టుకతోనే అంధులుగా జన్మించిన ముగ్గురు కుమారులకు సపర్యలు చేయడానికి వృద్ధురాలు శాంతాబాయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మానవీయ కోణంలో స్పందిస్తూ, శాంతాబాయి కుటుంబానికి అవసరమైన తోడ్పాటును అందించాల్సిందిగా ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని జిల్లా అధికారులతో కూడిన బృందం ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారని అన్నారు. ప్రభుత్వం తరపున శాంతాబాయికి వృద్ధాప్య పెన్షన్, ఆమె ముగ్గురు కుమారులకు దివ్యాంగుల పెన్షన్ వస్తోందని వెల్లడించారు. శాంతాబాయి కుటుంబం ముందుకు వస్తే, ప్రభుత్వ భాగస్వామ్యంతో డిచ్ పల్లి మండలం రాంపూర్ లో అన్ని వసతులతో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలో చేర్పించి, తగిన సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. స్వగ్రామంలోనే ఉండాలని వారు కోరుకుంటే, స్థానికంగానే వారికి అవసరమైన సదుపాయాలు, సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులతో చర్చించామని, బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచేలా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.

# ఖనిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ.
- మంద కిష్ట మాదిగ జన్మదినం పురస్కరించు కొని స్వీట్స్ పంపిణి.

గోదావరిఖని జూలై-07 (విజన్ ఆంధ్ర) పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ లో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఇరుగురాల శివకుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, మంద కిష్ట మాదిగ జన్మదినం పురస్కరించుకొని స్వీట్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా

ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను, సమాజానికి చేసిన సేవలను శివకుమార్ వివరించారు.




ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి కార్పొరేషన్ అధ్యక్షులు కన్నూరి ధర్మ, జిల్లా నాయకులు ఇదునూరి కొమురయ్య, కార్పొరేషన్ నాయకులు రాచర్ల రాజేశం, గుడ్ల రాకేష్, డివిజన్ అధ్యక్షులు జనగామ బొడ్డు మహి, అధికార ప్రతినిధి జనగామ శివరాం, ఎమ్మార్పీఎస్ నాయకులు జనగామ రాజలింగ్, బద్రి, క్రాంతి, సంపత్, లింగ స్వామి, దుర్గ ప్రసాద్, రంజిత్ టింకుల్. తదితరులు పాల్గొన్నారు.

# పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు..

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూలై 07: డ్రీమలాండ్ గార్డెన్ నందు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన శుభసందర్భంగ వారిని ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుగా నియమితులైన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న కి పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ చేతుల మీదగా జరుగుతున్న సన్మాన కార్యక్రమంలో పాల్గొని దరువు అంజన్న ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర నాగేశ్వర్ రావు, బాబ్జి, లోకేష్ రెడ్డి మరియు టీం పట్వారీ పాల్గొనటం జరిగింది.





## విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### ఆర్డీవో కు వినతిపత్రం అందజేసిన విశ్వబ్రాహ్మణులు

ఆర్మూర్ జూలై07:(విజన్ ఆంధ్ర ): విశ్వబ్రాహ్మణులు తమకు అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వ పథకాల్లో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్డీవోకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో శనివారం రోజు విశ్వబ్రాహ్మణుల రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాథం ఆదేశాల మేరకు అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం శాంతియుతంగా ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చేతివృత్తికి దూరమైన విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల అధ్యక్షుడు నూనె గంగాధర్, ఆర్మూర్ జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ నరసయ్య, విశ్వకర్మ యోజన అధ్యక్షుడు రాగి నరేష్, కళ్యాణ్, శ్రీకాంత్, నూనె మునాల్, తాడూరి నరేష్, సంతోష్, రవి, ప్రదీప్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్ ఎస్. దిలీప్ కుమార్ ఇండ్లమ్మ ఇళ్లపై రివ్యూ



నిజామాబాద్ జూలై07:(విజన్ ఆంధ్ర)అన్ని గ్రౌండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ అన్ని వార్డ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని అయిన వార్డ్ అధికారులకు తెలిపారు. సమయపాలన పాటించి , నిర్దేశించిన సమయంలో పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు .కమిషనర్ అన్ని ధృవీకరణ అధికారులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు .వార్డ్ అధికారులు ,సంబంధిత వార్డ్ అధికారులతో సమన్వయంతో ఏదైనా క్షేత్ర సమస్యలను పరిష్కరించండి.అన్ని ధృవీకరణ అధికారులు, అన్ని మున్సిపల్ ఇంజనీర్లు, అధికారులులు వార్డ్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో

దేవగణ్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సినీ నిర్మాణంలో కీలకమైన యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియో, ఏఐ, ఇతర సదుపాయాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టూడియో నిర్మాణాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని అజయ్ దేవగణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ స్థాయి స్టూడియో నిర్మాణంతో పాటు సినీ పరిశ్రమలో వివిధ విభాగాలకు అవసరమైన నిపుణులను అందుబాటులోకి తెచ్చేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అజయ్ దేవగణ్ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలను, వివిధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను సీఎం రేవంత్ రెడ్డి అజయ్ దేవగణ్కు వివరించారు. తెలంగాణ రైజింగ్కు సంబంధించి మీడియా, సినిమా రంగాలకు ప్రచారకర్తగా ఉంటానని అజయ్ దేవగణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అంబీర్ చెరువు..

**చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను ఎత్తుకెళ్లిన దొంగలు**

**కానరాని సీసీ కెమెరాలు**

**సాయంత్రం 6 దాటితే చాలు అక్కడ మందుబాబులు చిందులేస్తారు.**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూలై 07: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటిపడితే చాలు మందుబాబులు ఇక్కడ తిష్ట వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సెక్యూరిటీ లేకపోవడతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిస అయిన యువత చెడిపోతున్న తరుణంలో అంబీర్ చెరువు చుట్టూ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. చెరువుగట్టు పై ప్రతిరోజు యువకులు బర్త్ పార్టీలు హంగామా జరుగుతూ ఉంటుంది. ప్రతిరోజు రాత్రి మందుబాబులు చిందులేస్తున్నారు. నిత్యం అక్కడ దర్శనమిచ్చే మందు బాటిళ్లు ,బీరు సీసాలు ఇందుకు నిదర్శనం. మద్యం సేవించడం తోపాటు బీరు బాటిళ్లను, మద్యం బాటిళ్లను మద్యం బాబులు పగలగొడుతున్నారు.మరికొందరు జంటలుగా వచ్చి విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ఎత్తుకెళ్లిన దొంగలు

అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను రాత్రికి రాత్రే దొంగలు ఎత్తుకెళ్తున్నారు. ఇలాగా వదిలేస్తే అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను మొత్తం దొంగల పాలు అవుతుందని అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



# ఊరెళ్లలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

చేవెళ్ల,జులై 07 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధి ఊరెళ్ల వార్డులో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు గంగారం నరేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల కో. ఆర్డినేటర్ మల్లికార్జున హాజరై నేతలతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలను అందరికీ అందేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు జహంగీర్, ఊరడి నర్సింలు, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఉప సర్పంచి విఠలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పెంటయ్య, చందు, యాదయ్య, బాయికాడి మల్లేష్, రమేశ్, సభ్యులు మహేందర్, రాము, ప్రవీణ్, మహేందర్, రాజు, అనిల్, సంజీవయ్య, జయరాజ్, అశోక్, మహ్మద్



మొయిజ్, యాదగిరి, శ్రీకాంత్, శివాజీ, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

### - బర్దిపూర్ ఆశ్రమ ఉత్సవ కమిటీ చైర్మన్, సభ్యులు

జహీరాబాద్ జులై 07 (విజన్ఆంధ్ర) : సంగారెడ్డి జిల్లాలోని ఝరాసంగం మండలం బర్దిపూర్ అప్పగారిపై దుష్ప్రచారం లేనిపోని అభాండాలు వేస్తే సహించేది లేదని ఉత్సవ కమిటీ చైర్మన్ రమేష్ పాటిల్, సభ్యులు బి ,కృష్ణ, జి.నర్సింలు, జి.నాగన్న పాటిల్, కే. శ్రీనివాస్, బి. ఎల్లన్న, అమృతయ స్వామి భక్తులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మునిపల్లి మండలం బుదేరా శివారులోని సర్వేనెంబర్ 30/73,కు అప్పగారికి సంబంధం లేదని పేర్కొన్నారు. అప్ప గారు ఇప్పటివరకు ఎవరిపైన దూషించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. లేనిపోని ప్రచారం చేస్తే తప్పకుండా మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. సదరు విషయంపై బుదేరా గ్రామానికి చెందిన రమేష్ యాదవ్ అనే వ్యక్తి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నట్లు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రమేష్ యాదవ్, సరస్వతి, రాజలింగం, జగన్, పై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై పరువు నష్టం దావా వేస్తామన్నారు. ప్రతి విషయంలోనూ రమేష్ అనే వ్యక్తి కల్పించుకొని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రీ దుర్గ ఆగ్రోటెక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

సూర్యాపేట జులై 07:(విజన్ ఆంధ్ర) హార్వేస్టర్స్ నడిపే రైతులకు దూరభారంతో పాటు ఆర్థికభారాన్ని తగ్గించేందుకై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గ ఆగ్రోటెక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు మామిడి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలో హైదరాబాద్ సర్వీస్ రహదారి వెంట నుతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా ఆగ్రోటెక్ ను తమ తల్లిదండ్రులు మామిడి నాగయ్య పున్నమ్మలచే ప్రారంభింపజేసి మాట్లాడారు. లోయల్, కుబేట, గ్యామ్ కంపెనీలకు చెందిన హార్వేస్టర్ స్పేర్ పార్ట్స్కు తమ దుకాణం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందన్నారు. హార్వేస్టర్లు నడిపే రైతులు చిన్న చిన్న వస్తువులకు దూర ప్రాంతాలైన చిట్యాల, చౌటుప్పల్, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళుతున్నారని అన్నారు. వారికి దూరభారంతో పాటు ఆర్థికభారం తగ్గించి హర్వేస్టర్ రంగంలో ఐదేళ్ళ అనుభవంతో నాణ్యమైన వస్తువులను తాము అందించనున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లా ప్రజలు తమ సేవలను సద్వినియోగం చేసుకొని శ్రీ దుర్గా ఆగ్రోటెక్ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతగాని జానయ్య, సరళ, మండాది శ్రీనివాస్, జ్యోతి తదితరులు ఉన్నారు.

## లోటస్ మెన్స్,ఉమెన్ బ్యూటీ పార్లర్ ప్రారంభం..

### ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక మెహింది డిజైన్ లు

సూర్యాపేట జులై 07:(విజన్ ఆంధ్ర) సూర్యాపేటలో నిర్మల హాస్పిటల్ ఎదురు రోడ్డులో లోటస్ బ్యూటీ పార్లర్ లోటస్ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ ను సోమవారం నిర్వాహకులు తాళ్లపల్లి రచన, జ్యోతిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోటస్ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ నందు పురుషులకు ఆధునిక పద్ధతిలో హెయిర్ డ్రెస్సింగ్ చేయబడుతుందని చెప్పారు.యూపీకి చెందిన శిక్షణ పొందిన ముజీబ్ ఆధ్వర్యంలో పురుషుల కు సెలూన్ నిర్వహించబడుతుందని వారు తెలిపారు.మహిళలకు ప్రత్యేకంగా హైడ్రో ఫేసియల్ మేకప్,వెడ్డింగ్ మేకప్ చేయబడతాయని ఆషాడ మాసం సందర్భంగా మహిళల కోసం ప్రత్యేకంగా మెహేంది డిజైన్లు చేయబడతాయని వారు తెలిపారు.మహిళల బ్యూటీ పార్లల్ లో పది సంవత్సరాల అనుభవం కలిగిన డిజైనర్ల వారి ఆధ్వర్యంలో బ్యూటీ పార్లర్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తాళ్లపల్లి రచన ,తాళ్లపల్లి జ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కళ్యాణ్, ముజీబ్, నాని, ఎర్రంశెట్టి ఉపేందర్, గోపగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ సీసీ రోడ్లపై ఫుల్ వీల్స్ ట్రాక్టర్ తిరిగితే కఠిన చర్యలు తప్పవు

## నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్






నేలకొండపల్లి జూలై 6 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లి మండలంలోని గ్రామాలలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామాలలోని ట్రాక్టర్ డ్రైవర్లు ఎవరైనా బీటీ సీసీ రోడ్లపై ఫుల్ వీల్స్ ట్రాక్టర్ నడిపితే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా రోడ్లపై ఫుల్ వీల్స్ తో తిరిగితే గ్రామాలలో ఉన్న రోడ్లు పాడవుతాయని. అవి పాడు కాకుండా ఉండాలంటే డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని ఆయన చెప్పారు. రోడ్లు వేయాలంటే లక్షలాల రూపాయలు ఖర్చు అవుతుందని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం గ్రామాలలో ఉన్న ప్రతి పౌరుడి బాధ్యత అని సంతోష్ చెప్పారు. గ్రామాలలో ఉన్న ప్రజలుఎవరైనా ట్రాక్టర్లు ఫుల్ వీల్స్ వేసుకొని తిరిగితే ట్రాక్టర్ ఫోటో తీసి వెంటనే వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ కు అందించాలని ఆయన సూచించారు. ఒక గ్రామంలో వెయ్యి మంది ప్రజలు ఉంటే. అందులో ట్రాక్టర్ ఉండేది కేవలం 30 మందికి. ఆ 30 మందిని వెయ్యి మంది గ్రామస్తులు రోడ్లమీద ఫుల్ వీల్స్ నడపకుండా చూడలేరా అని ఆయన గ్రామస్తులను ప్రశ్నించారు. ఎవరికి వారు నాకెందుకులే అనుకుంటే మీ గ్రామంలో రోడ్లు పాడవుతాయని ఆయన చెప్పారు. రోడ్లును కాపాడాల్సిన బాధ్యత గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉంటుందని ఆయన చెప్పారు.



## కూకట్ పల్లి నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూలై 07: రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు ని కలిసి వారికి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. సిఐ మాట్లాడుతూ ప్రజల అవసరాల కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్ కొండలరావు కిషోర్ శ్రీధర్ సూర్యనారాయణ తదితరులు కలిశారు అధ్యక్షులు పురంధర్ రెడ్డి సిఐ కి వివేకానంద నగర్ డివిజన్ ఎస్సై చంద్రశేఖర్ కి రామకృష్ణ ఎస్సై డీన్ కి శాలువాలతో సన్మానం చేసి వారికి పేరుపేరునా అభినందనలు తెలిపారు.

# ప్రపంచమానవాళికిదిక్సూచికమ్యూనిస్టు ప్రణాళికలు

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్**

**ప్రభుత్వాలఅసమర్థ విధానాలతోమరింత పెరుగుతున్నకమ్యూనిస్టులబాధ్యత**

**సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎర్ర శ్రీనివాసరావు**

నవతెలంగాణ నేలకొండపల్లి 7 : 1848 ఫిబ్రవరి 24న జర్మనీలో కమ్యూనిస్టు పితామహులు కారల్ మార్క్స్ ఎంగెల్స్ రచించిన 20 పేజీలు ప్రణాళికనే ప్రపంచ మానవాళి విముక్తికి దిక్సూచి అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరుగుతున్న రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పార్టీ కార్యక్రమం- విశిష్టత అనే అంశంపై ఆయన తరగతి బోధించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయన్నారు. సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ సమాజం వల్ల సంభవించే పరిణామాలు, ప్రమాదాలను కమ్యూనిస్టు ప్రణాళికలో మార్క్స్ ఆనాడే కూలంకుశంగా వివరించారన్నారు. నేడు దేశాలు ఆర్థిక సంక్షోభం నుండి బయట పడాలంటే మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళికే సరైన మార్గమన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలు, మార్పులు, జీవి పుట్టుక, పరిణామం, వర్గాలు, వైరుధ్యాలు వంటి అనేక అంశాలపై నిశితంగా పరిశీలిస్తూ, పరిశోధిస్తూ మార్క్స్




అనేక వ్యాసాలను రచించి మానవాళి మనుగడకు దిశ నిర్దేశం చేశారన్నారు. ఆయన సిద్ధాంతం రచనల ద్వారా ప్రజలలో వస్తున్న చైతన్యాన్ని జీర్ణించుకోలేని సామ్రాజ్యవాద పెట్టుబడిదారులు ఆయనను ఆయా దేశాల నుండి తరిమేశారన్నారు. ఆయన జీవిత చివరి దశలో వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఆయన మరణానంతరం 17 మంది మాత్రమే ఆయన వెంట ఉండి దహన సంస్కారాల్లో పాల్గొన్నారన్నారు. ఆ మహనీయుడు చూపిన సిద్ధాంతం, మార్గాన్ని 170 ఏళ్ల తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుర్తించిన 100 దేశాలు ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారన్నారు. వారు రాసిన అంతర్జాతీయ కమ్యూనిస్టు లీగ్ ప్రణాళిక ఆధారంగా భారతదేశంలో 1964 అక్టోబర్ 30న భారతదేశంలో పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. వర్గ పోరాటాల ద్వారానే కార్మిక రాజ్యస్థాపన సాధ్యమవుతుందన్నారు. బూర్జువా రాజకీయాలను అంతమొందించాలంటే విప్లవ రాజకీయాలను విస్తృతం చేయాలన్నారు. సమాజంలో పేదలు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరేందుకు విప్లవ రాజకీయాలే కీలకమన్నారు. జనతా ప్రజాస్వామిక విప్లవం సాధన లక్ష్యంగా కార్యకర్తలు కార్మిక వర్గ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. తద్వారా పార్టీ విశిష్టతను మరింత పెంచాలన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేస్తూ వర్గ పోరాటాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం పార్టీ నిర్మాణం అనే అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు క్లాస్ బోధించారు. అనేకమంది అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైందే కమ్యూనిజం అన్నారు. బాంచన్ దొర అన్న చేతులతో బందూకులు పట్టించి నైజాం దొరలను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. కమ్యూనిస్టులు తాత్కాలిక అవసరాల కోసం కాకుండా సమ సమాజ నిర్మాణమైన లక్ష్యంగా దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ముందుకు సాగుతారన్నారు. రానున్న కాలంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలపై ఉధృతమైన ఉద్యమాలను నిర్మించేందుకు కార్యకర్తలు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అంతర్జాతీయ కార్మిక సంఘాలు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ శిక్షణా తరగతులలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పకిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, పెద్దిరాజు నరసయ్య, శీలం అప్పారావు, దుగ్గి నరసింహారావు, బొడ్డు మధు, రాసాల నవీన్, మందడపు మురళీకృష్ణ, కూరపాటి అప్పారావు, బలుసు ప్రమీల, సీనియర్ నాయకులు భూక్య కృష్ణ, ఆలగడప అంజయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, మందడి కోదండ రామారావు, పెదపాక ప్రసాదు, చావా రామయ్య, శాఖ కార్యదర్శులు నెల్లూరి నాగేశ్వరరావు, కె.వి చారి, గురజాల వెంకటేశ్వర్లు, కొరదల సీతారాములు, పెదపాక మల్లేశ్వరరావు, మీగడ లింగరాజు, వాసంశెట్టి నరసయ్య, సామల మల్లికార్జునరావు, ప్రజానాట్యమండలి కళాకారులు గాదె వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుమస్తా సంఘం అధ్యక్షులు గా బాల ఆంజనేయులు

## ...ప్రధాన కార్యదర్శి గా గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవం





నిజామాబాద్ జూలై07:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. గుమస్తా సంఘంలో మొత్తం 300 మంది ఓట్లు ఉండగా 278 ఓట్లు పోలయ్యాయి. సోమవారం గుమస్తా సంఘంలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరిగాయి. సాయంత్రం 5 గంటలకు ఎన్నికల అధికారులు ఫలితాలు వెల్లడించారు. గుమస్తా సంఘం అధ్యక్షుడిగా బాల ఆంజనేయులు 204 భారీ ఓట్లతో ప్రత్యర్థి కొక్కు నర్సయ్య పై గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి గా గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా రాజ్ గణేష్ 27 ఓట్ల తో గెలుపొందారు. కోశాధికారిగా వెంకటేష్ 20 ఓట్లతో గెలుపొందారు. సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీ సంబరాలు నిర్వహించారు. వ్యాపారులు గుమస్తా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. దాదువాయి సంఘం అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలిపారు.

## విఠలేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన – అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జులై 07:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నందేవాడలోని విఠలేశ్వర్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విఠల రుక్మిణీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి హారతులు సమర్పించారు. ఆలయ పూజారుల చేతుల మీదుగా ఆయనకు పూర్ణకుంభ స్వాగతం నిర్వహించి ఆలయ కమిటీతో ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి ఈ మొదటి పండుగ హిందువులకు ప్రత్యేకమైందని అన్నారు. విష్ణు మూర్తి కృపతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ముఖ్యంగా రైతులకు తొలకరి వానలు కురిసే ఈ సమయంలో అనువైన వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎర్రం సుదీర్, ఆలయ కమిటీ సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది.

# నైపుణ్యసామర్థ్యం, ప్రతిభను గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు

## పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



కరీంనగర్, జూలై 07 (విజన్‌ఆంధ్ర ప్రతినిధి): కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంగా రాజన్న జోన్ 3 స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ పెంపొందించుకునేందుకు ఈ పోలీసు డ్యూటీ మీట్ ను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు. నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత మరియు నైపుణ్యం కనబరిచే విధంగా ఈ పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జూలై నెలలో వరంగల్ లో నిర్వహించనున్నారని, దానిలో భాగంగా రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు రాజన్న జోన్ పరిధిలోని కరీంనగర్, సిద్దిపేట పోలీస్ కమీషనరేట్లు, మెదక్, కామారెడ్డి మరియు సిరిసిల్ల జిల్లాల పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో రాజన్న జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై డ్యూటీ మీట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత సాధించే దిశగా ఈ డ్యూటీ మీట్ ఉపయోగపడుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు. సోమవారం రాజన్న జోన్ పరిధిలోని అధికారులు, సిబ్బందికి వలు విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతున్నాయి. వాటిలో:

సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్: ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్, ఓరల్ టెస్ట్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్, ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ (ప్రాక్టికల్, మౌఖిక పరీక్ష), క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ (ప్రాక్టికల్), పోలీస్ పోర్ట్రైట్ (ప్రాక్టికల్,రాత పరీక్ష), అబ్జర్వేషన్ టెస్ట్ (ప్రాక్టికల్, రాత పరీక్ష). యాంటీ సబాటేజ్ చెక్: వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సెస్ కంట్రోల్. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్: కంప్యూటర్ అవేర్నెస్, ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్: ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్, నార్కోటిక్స్, సెర్చ్. పోలీస్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ కాంపిటీషన్. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేయబడతారని కమీషనర్ తెలిపారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు, అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులను పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం, మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ లలో వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సాహం లభిస్తుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని, ఇక్కడ ఎంపికై రాజన్న జోన్ తరపున మరియు జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి కరీంనగర్ కమిషనరేట్ కు, రాజన్న జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.సీ.పీ భీంరావు, ఏసీపీ లు శ్రీనివాస్, జి.విజయ్ కుమార్, వాసాల సతీష్, వేణుగోపాల్, యాదగిరి స్వామి, రంగ నాయక్, పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ రీజియన్ అకౌంట్ ఆఫీసర్ గా లోకల రమేష్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 07, (విజన్ ఆంధ్ర) టి జి ఎస్ ఆర్ టి సి ఆదిలాబాద్ రీజియన్ అకౌంట్స్ ఆఫీసర్ గా లోకల రమేష్ సోమవారం అనగా 07-07-2025 నా ఆర్ ఎం ఆఫీసులో అదిలాబాదులో పదోన్నతి పై రిపోర్ట్ చేయడం జరిగింది.... అసిస్టెంట్ మేనేజర్ ఫైనాన్స్ నుండి ప్రమోషన్ పొందడం జరిగింది....

## పోలీస్ ప్రజావాణికి 27ఫిర్యాదులు

### ...పోలీస్ కమిషనర్ సాయి చైతన్య





నిజామాబాద్ జులై07:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో పోలీస్ ప్రజావాణి ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమీషనర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. వివిధ ఫిర్యాదులకు సంబంధించిన 27ఫిర్యాదులను స్వీకరించారు.

# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల దాడులు

**జూదమాడుతున్న 159 మందిని అరెస్టు చేసి రూ. 2,85,645 నగదు స్వాధీనం, 22 కేసులు నమోదు**

**గత 15 రోజుల్లో 9 మట్కా కేసుల్లో 16 మంది అరెస్టు, రూ. 50,570 నగదు స్వాధీనం**

**బహిరంగ మద్యపానం చేస్తున్న 986 మందిపై కేసులు నమోదు**

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ హెచ్చరిక**



కడప జులై 07 (విజన్ ఆంధ్ర) జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ హెచ్చరించారు. జిల్లాలో గత 15 రోజుల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ జరిపిన దాడుల వివరాలను జిల్లా ఎస్.పి గారు వివరించారు. మట్కా, గ్యాంబ్లింగ్ పై ముమ్మర దాడులు చేసి జిల్లాలో గత 15 రోజుల్లో జూదమాడుతున్న మొత్తం 159 మందిని అరెస్టు చేసి రూ. 2,85,645 నగదు స్వాధీనం చేసుకుని 22 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 9 మట్కా కేసులు నమోదు చేసి మొత్తం 16 మంది అరెస్టు చేసి రూ. 50,570 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు అలాగే

1.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని రెండు కేసుల్లో 4 మంది అరెస్టు చేసామన్నారు

గంజాయి విక్రయిస్తున్న 4 మందిని అరెస్టు చేసి 1.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని రెండు కేసులు నమోదు చేసినట్లు జిల్లా తెలిపారు.

అదేవిధంగా బహిరంగ మద్యపానం పై దాడులు చేసి బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తున్న వారిపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మర దాడులు నిర్వహించి 986 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 57 మందిపై కేసులు నమోదు చేశామన్నారు

– కోడి పందేలపై దాడులు:

కోడి పందెం కేసు నమోదు చేసి 6 మందిని అరెస్టు చేసి రూ. 5,050 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఇతర నేరాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 112 కు తెలియచేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ తెలిపారు.

## జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 07, (విజన్ ఆంధ్ర) కేంద్ర కార్మికసంఘాలు తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెకు ,రైతు ,వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన గ్రామీణ బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) సీపీఎం ఆదిలాబాద్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభాలు తెచ్చి పెట్టడానికి కార్మికవర్గాన్ని కట్టు బానిసలు చేయడానికి పాత కార్మికచట్టాల స్థానంలో 4 కోడ్ లను తీసుకొచ్చింది . వ్యవసాయరంగాన్ని బడా బాబులకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నది . ఉపాధి హామీ పథకానికి నిధుల కోతపెట్టింది . నిరుద్యోగం పెరిగింది .ఉపాధి వకాశాలు తగ్గాయి ,నిత్యావసర సరుకుల ధరలు 300శాతం పెరిగాయి .ప్రభుత్వ రంగ సంస్థలను మూతవేయడం లేదా అమ్మివేయడమో చేస్తున్నది . అడవులను , రైల్వే లను అదానికి ,విమానాలు టాటాకు ,సాంకేతిక రంగాన్ని అంబానీలకు కట్టబెడుతున్నది. వారికీ వేల కోట్ల రూపాయలు దోసిపెడుతున్నది.అమెరికాకు గులాం అంటున్నది. రెండో పక్క మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుండీ పక్కదారి పట్టిస్తున్నది. ప్రజాసమస్యల పరిష్కారం కోసం జరుగుతున్నా జాతీయ సార్వత్రిక సమ్మెలో కార్మికులు ,కర్షకులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) ఆదిలాబాద్ జిల్లా కమిటీ పిలుపునిస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ తెలిపారు.

## అవినీతి ఆరోపణల పరారీలో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ జావిద్ అరెస్ట్



మిర్యాలగూడ జులై 7 (విజన్ ఆంధ్ర) : మిర్యాలగూడ డిప్యూటీ తహసీల్దార్ జావీద్ ను సోమవారం ఏసీబీ ( సివిల్ సప్లై శాఖ సీజ్ చేసిన వాహనాలను విడుదల చేసేందుకు బాధితుడి నుంచి రూ. 1,00,000 డిమాండ్ న్నాడు. దీంతో కలెక్టర్ సస్పెన్షన్ చేశారు. అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. ఆయన ను ఏసీబీ అధికారులు పంపినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలి.. సిఐ నాగరాజు




పేట్ బషీరాబాద్, జూన్ 7 (విజన్ ఆంధ్ర)బీ విద్యార్థి దశ నుండే టాపిక్ పై అవగాహన కలిగి ఉండాలని అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు అన్నారు. ఈ మేరకు సోమవారం జీడిమెట్ల విలేజ్ లోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ, పాఠశాల విద్యార్థులతో ట్రాఫిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల గ్రామం నుండి గాంధీ విగ్రహం, ఎన్ హెచ్ 44 వరకు విద్యార్థులతో వివిధ ప్లకార్డులను ప్రదర్శించి, సమాజంలో అవగాహన, ట్రాఫిక్ క్రమశిక్షణను పెంపొందించడానికి, ట్రాఫిక్ అవగాహన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడపవద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనల కు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక విద్యార్థి కూడా వారి కుటుంబ సభ్యులకు ట్రాఫిక్ నిబంధనల గురించి క్షుణ్ణంగా తెలియజేయాలని వివరించారు.



## స్థానికులతో స్టెప్పులేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 07 , (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ పరిధిలోని తాంసి మండలంలో 600 సంవత్సరాల చరిత్ర గల కప్పర్ల పీరీలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా పండుగ వాతావరణంలో ఒకేచోట చేరి మొహారం పండుగను ఘనంగా నిర్వహించారు. పీరీల దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. స్థానికులతో కలిసి పీర్ల ఊరేగింపులో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ స్టెప్పులేశారు.

# ఘనంగా TUWJ జిల్లా నాలుగో మహాసభలు



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర) జూలై 8 నాగర్ కర్నూల్ జిల్లాలోని %ఖఔజీ% (తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్) నాలుగో జిల్లా మహాసభలు నేడు జూలై 8 మంగళవారం నిర్వహించనున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో ఉన్న రూబీ గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, వివిధ రాజకీయ, ప్రజాసంఘ, పాత్రికేయ సంఘాల నాయకులు, ప్రముఖులు పాల్గొననున్నారు. జిల్లావ్యాప్తంగా పాత్రికేయులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని గోలి సుదర్శన్ రెడ్డి కోరారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మినీ ఇండియా కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జూన్ 7 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ లో భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే మినీ ఇండియా అని అన్నారు. ఇలా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని చెప్పుకుంటుంటే

ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. నిరుద్యోగులకు, నిరుపేదలకు ఉపాధికల్పన స్థావరంగా కుత్బుల్లాపూర్ మారిందాన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు...

# కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



కుత్బుల్లాపూర్, జూన్ 7 (విజన్ ఆంధ్ర)బీ కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సోమవారం సిఎండి శ్రీదేవి నీ కలిసి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్. ఈ మేరకు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో మౌలిక వసతులు, సరే అయిన అభివృద్ధి లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దానికి అయ్యే సుమారు ఖర్చు 12 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ప్రతిపాదనను వారు సిఎండి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే సానుకూలంగా స్పందించిన సిఎండి శ్రీదేవి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలలో, నిజాంపేట్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరి వ్యవహరిస్తున్నారని సీఎండికి వివరించారు. వారిని కట్టడి చేయకపోతే అధికారులకు, ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ విషయాన్ని విన్న సిఎండి శ్రీదేవి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులపై నిఘా ఏర్పాటు చేసి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పాల వ్యాపారి ఇంట్లో చోరీ చేసిన ముగ్గురు నిందితులు అరెస్ట్...

కుత్బుల్లాపూర్, జూన్ 7 (విజన్ ఆంధ్ర)బీ పాల వ్యాపారి ఇంట్లో చోరీ చేసిన నిందితులను జీడిమెట్ల పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు సోమవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్ నాయక్ నగర్ కు చెందిన సంగమేష్ వయస్సు (35) వృత్తి పాల వ్యాపారం. కాగా ఇతను ఈ నెల 2వ తారీఖున పటాన్చెరువులో ఓ ఫంక్షన్ కు వెళ్ళాడు. ఫంక్షన్ కు వెళ్తున్న క్రమంలో ఎస్ఆర్ నాయక్ నగర్ లో తన ఇంటి వద్ద ఉన్న వారికి ఫోన్ చేసి తను రావడానికి ఆలస్యం అవుతుందని కావున లాక్ వేయకుండా, తలుపులు దగ్గరకు మాత్రమే వేయమన్నాడు. ఈ విషయాన్ని తన వద్ద పనిచేస్తున్న ఆసిఫ్ విన్నాడు. ఇదే అదునుగా భావించిన ఆసిఫ్ తన స్నేహితులైన మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ అమీర్ లను పాల వ్యాపారి అయినా సంగమేష్ ఇంటి వద్దకు పంపించాడు. అక్కడ తలుపులు దగ్గరకు మాత్రమే వేసి ఉండడంతో తలుపులు తీసుకొని లోపటికి సులువుగా వెళ్లారు. ఇంట్లో దాచి ఉంచిన మూడున్నర లక్షల రూపాయలతో పాటు ఒక ఫోన్ ను కూడా దొంగిలించి పారిపోయారు. వీరు పారిపోతున్న క్రమంలో సంగమేష్ కూతురు రిషిక వారిని గమనించింది. రాత్రి సమయంలో సంగమేష్ ఇంటికి రావడంతో అనుమానం వచ్చిన కూతురు వెంటనే తండ్రికి



ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. దీంతో మూడవ తారీఖున సంగమేష్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య తన బృందంతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లారు. అక్కడనుండి 5 కిలోమీటర్ల దూరం వరకు దాదాపు 130 సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దొంగతనంలో ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నట్లు, వారిలో ఒకరు సంగమేష్ వద్దనే పనిచేస్తున్నట్లు గుర్తించారు. వీరు దొంగిలించిన మొబైల్ ఫోన్ను షాపూర్ నగర్ మార్కెట్లో విక్రయించడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు వారిని ఆపారు. అనంతరం వాళ్లను ప్రశ్నించగా వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు చూపించలేకపోవడమే కాకుండా అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వారిని విచారించగా తాము దొంగతనం చేసినట్లు అంగీకరించారు. వారి వద్ద నుండి రూ రెండు లక్షల 15 వేలు, నాలుగు మొబైల్ ఫోన్ లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు. వారు దొంగిలించిన కొంత డబ్బును ఆన్లైన్ బెట్టింగ్ కు వాడుకున్నట్లు తెలిపారు. గతంలో వీరు ఆన్లైన్ బెట్టింగ్ ఆడి డబ్బు పోగొట్టుకొని ఆర్థిక ఇబ్బందులకు గురైనట్లు విచారణలో తెలిపారు. ఈ కేసును చేదించి నిరసనను పట్టుకొని వారి వద్ద నుండి రెండు లక్షల 15 వేల రూపాయలు రికవరీ చేసిన జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, డి ఎస్ ఐ శ్యాంబాబు వారి బృందాన్ని ఏసిపి నరేష్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్యాంబాబు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, కానిస్టేబులు ప్రేమ్ కుమార్, నరేష్, మోహన్, రాజ్ కుమార్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల గ్రామంలో మొన్న నీటిగుంతలో పడిన చిన్నారుల కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అనంతరం బోరజ్ మండలం పిప్పర్వాడ గ్రామానికి చెందిన సరసన్ వెంకట్ రెడ్డి (ఆరెంజ్ ట్రావెల్స్ ) అంత్యక్రియల్లో పాల్గొని, జైనాథ్ మండలం కరంజి గ్రామానికి చెందిన దివంగత గణపతి రెడ్డి సతీమణి ఏనుగు సుస్మిత మరణించడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి%శీ%చడం జరిగింది. తదనతరం ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీష తండ్రి రిటైర్డ్ సీఐ లచ్చన్న మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదిలాబాద్ డీసీసీ జీవన్ రెడ్డి తో కలిసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించడం జరిగింది. వారివెంట మావల కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,నలిమేల నవీన్ రెడ్డి, రెండ్ల రాజన్న, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


## అక్రమ షెడ్డులను తొలగించాలి



ముధోల్:07జూలై( విజన్ ఆంధ్ర: ను తొలగించాలి మండల కేంద్రమైన ముధోల్ లోని రజక సంఘం స్మశాన వా టికకు అనుకొని ఉన్న అక్రమ షెడ్డులను తొలగించాలని సో మవారం రజక సంఘం సభ్యు లు గ్రామపంచాయతీ ఈవో అన్వర్ ఆలీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక స్మశాన వాటికకు వెళ్లే దారిలో షెడ్ల నిర్మాణాలు ఉండడంతో మురుగునీరు చేరి ఇబ్బందుల కు గురవుతున్నామన్నారు. సర్వేనెంబర్ 6లో స్మశాన వా టిక ఉందని దానిని కొందరు వ్యక్తులు అక్రమంగా షెడ్లను వేసి కబ్జా చేశారన్నారు. దీంతో అంత్యక్రియలకు వెళ్లడానికి ఇబ్బందులకు ఎదుర్కొంటు న్నామని పేర్కొన్నారు. అక్రమ షెడ్యూల్ అను తొలగించి వా రిపై కఠిన చర్యలు తీసుకోవాల ని వినతి పత్రంలో పేర్కొన్నా రు. వినతిపత్రం అందజేసిన వారిలో రజక సంఘం సభ్యు లు బాలాజీ, పోతన్న, గోపి, ఎస్. నరేష్, కోట్ల భూమన్న, బన్నెల్లి శ్రీనివాస్,రమేష్, కొట్ల మహేష్ తో పాటు తదితరులున్నారు

## ఏఐ-ఆధారిత ఎంసీపీ సెర్వర్ ఆవిష్కరించిన ఫై మనీ

హైదరాబాద్, జూలై 07 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ ద్రవ్య నిర్వహణ ప్లాట్‌ఫాం అయిన ఫై మనీ దేశంలో తొలిసారిగా ఒక వ్యక్తిగత ఆర్థిక ఎంసీపీ సెర్వర్‌ను ఆవిష్కరించిందని ఫై మనీ సహ వ్యవస్థాపకుడు సుజిత్ నారాయణన్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవహారాలు, బ్యాంకు లావాదేవీలు, పెట్టుబడి యాప్‌లు, స్టాక్‌లు, మ్యూచువల్ ఫండ్లు, రుణాలు, క్రెడిట్ కార్డులు అన్నీ ఒకేచోట చూసుకోవచ్చన్నారు. ఏఐ టూల్‌ను ఉపయోగించి, ఈ వ్యూను ఏఐ అనుకూల ఫార్మాట్‌లో షేర్ చేయొచ్చని తెలిపారు.




## జిల్లా కేంద్రంలో డైట్ కళాశాలలో పలు అంశాలపై వర్క్ షాప్ నిర్వహించిన జిల్లా విద్యాధికారి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున ప్రోగ్రెషన్ ఆక్టివిటీ, ఎఫ్ ఆర్ ఎస్ , టీచర్స్ డేటా యాక్టివేషన్, బడిబాట ఎన్రోల్మెంట్ ,యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల ఆన్లైన్ నమోదు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి విద్యార్థుల సంబంధించి భవిత కేంద్రాల్లో మౌలిక వసతుల గురించి మొదలు అంశాల పైన జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు మరియు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ , సీసీఓ లతో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అమలవుతున్నటువంటి అన్ని అంశాలపై చక్కటి అవగాహన కలిగి ఉండాలని మరియు ఆన్లైన్ నమోదు ప్రక్రియలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని సూచించనైనది.



ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నవారు సెక్టోరియల్ అధికారులు రఘు రమణ ఉప్పం తిరుపతి, సుజాత్ ఖాన్, ఉస్మాన్ తది తరులు పాల్గొన్నారు.

## రిమ్స్ మరియు సూపర్ స్పెషలిటీ ఆసుపత్రులలో పని చేస్తున్న శానిటేషన్ పేసెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు ప్రభుత్వం సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కనీసం 32 వేల వేతనాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించిన ఏఐటియుసి నాయకులు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 07 , (విజన్ ఆంధ్ర) ఏఐటియుసి అనుబంధం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ %oడ% ఎంప్లాయిస్ యూనియన్ రిమ్స్ బ్రాంచ్ అధ్యక్షకార్యదర్శులు జి. సంగీత, ఎండి ఖాసీం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం కు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్యతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి కి వినతిపత్రం అందించి కృష్ణ ఏజెన్సీ వారి టెండర్ గడువు 30/06/2025 కు ముగిసింది ఐనా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కొత్త టెండర్లకు పిలువలేదు కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెడికల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కార్మికులకు సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికులకు పెరుగుతున్న నిత్యావసర సర్కులకు అనుగుణంగా కార్మికులకు కనీసం 32 వేలు ఇచ్చేటట్టు చరియాలు తీసుకోవాలని కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు సిర్ర దేవేందర్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో మాట్లాడుతూ అలాగే కృష్ణ ఏజెన్సీ గడువు ముగియడం తో తమరు కృష్ణ కాంట్రాక్టర్ ఏజెన్సీ ని రద్దు చేశామని మీడియా ద్వారా తెలియ చేశారు కదా ఏ ఏజెన్సీ ని నియమిస్తున్నారని అడగగా టెండర్ లో యల్ 2 లో ఉన్న (ఏజిల్) స్పార్క్ వారిని 2 నెలల కోసం కొనసాగిస్తాం అని తెలపడం తో సిర్ర దేవేందర్ యల్ 2 లో ఉన్న (ఏజిల్) స్పార్క్ ఏజెన్సీ వారు 2022 వరకు రిమ్స్ కాంట్రాక్టర్ గా దాదాపుగా 4 సంవత్సరాలు కొనసాగి కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ కరెక్ట్ కట్టకుండా



కార్మికుల కష్టర్జితం దోచుకున్నారని అదే కాకుండా వారి ఆయములో కొత్త జి.ఓ. 68 వచ్చింది ఆ జి. ఓ ప్రకారం 11 నెలల ఏరియర్స్ ఇయ్యాలి కార్మిక సంఘాలు కార్మికులందరితో కలిసి అప్పుడున్న కలెక్టర్ దివ్య దేవరాజన్ ని మేడం ఏరియర్స్ ఇప్పించండి అని ధర్నా చేయగా 6 నెలల ఏరియర్స్ ఇచ్చి 5 నెలల ఏరియర్స్ ఇవ్వలేదు కావున అప్పుడున్న కార్మికులందరికి పిఎఫ్ ఈఎస్ఐ పూర్తిగా కట్టించి 5 నెలల ఏరియర్స్ ఇప్పించి కొనసాగించండి మా కార్మికులకు అభ్యంతరం లేదు లేదంటే 2 నెలల కోసం కృష్ణ ఏజెన్సీ వారినే కొనసాగించండని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా నాయకులు . సంతోష్, . పద్మ, కమలమ్మ, తదితరులు ఉన్నారు

## రేపు కట్ట పోచమ్మ తల్లి బోనాల జాతర

మంచిర్యాల ప్రతినిధి జులై 07,(విజన్ ఆంధ్ర) : మంచిర్యాల పట్టణం లోని హమాలివాడ కట్ట పోచమ్మ తల్లి బోనాల జాతర ఈనెల తొమ్మిదో తేదీ బుధవారం రోజున నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు, నల్ల కోటమ్మ లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ నల్ల శంకర్ తెలిపారు. సోమవారం పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నల్ల శంకర్ తో పాటు మాజీ కౌన్సిలర్ పూదరి ప్రభాకర్ మాట్లాడారు.నల్ల కోటమ్మ లక్ష్మయ్య ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే జాతరకు మంచిర్యాల పట్టణంతోపాటు హమాలివాడ టూ టౌన్ ఏరియా నుండి మహిళలు ప్రతి ఇంటి నుండి బోనంతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ జోగిని నిషా క్రాంతి జాతరలో పాల్గొని బంగారు బోనంతో అమ్మవారికి తొలి బోనం సమర్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ జాతరకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. హమాలివాడ హనుమాన్ సాయి ఆలయం నుండి ఉదయం 9 గంటలకు కట్ట పోచమ్మ ఆలయం వరకు బోనాల జాతర సాగుతుందని వివరించారు. అన్ని వర్గాల ప్రజలు, నాయకులు అధికారులు జాతరలో పాల్గొని జయప్రదం

**జోగిని నిషా క్రాంతి రాక**

**నల్ల కోటమ్మ లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ నల్ల శంకర్**




చేయాలని కోరారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు పోరెడి రాజు, రవీంద్రరావు, దోమల రమేష్, పానుగంటి రమాదేవి శ్రీనివాస్, నాయకులు గొంగళ్ళ శంకర్, వేముల సత్యం, చంటక్క తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగుల ఆర్థిక పునరావాసం కోసం

# 100% సబ్సిడీతో రూ. 7.50 లక్షల మంజూరు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీలు పంపిణీ

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 07 , (విజన్ ఆంధ్ర) మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల శాఖ ఆధ్వర్యంలో 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి నాన్-బ్యాంక్ లింక్డ్ స్కీమ్ కింద వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కిందజిల్లా స్థాయి కమిటీ ప్రతిపాదనలను పరిశీలించి, అర్హులైన (15) మందికి ఎంపిక చేసి, మొత్తం రూ. 7,50,000/- (ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) 100% సబ్సిడీగా మంజూరు చేయబడింది. ప్రతి లబ్ధిదారుడికి ఒక్కు యూనిట్ చొప్పున సబ్సిడీ కింద మంజూరైంది. ఈ సందర్భంగా సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఒ ఖుష్బూ గుప్తా తో కలిసి లబ్ధిదారులకు ఉ త్తర్వుల కాపీలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా పలువురు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈ పథకం ద్వారా వికలాంగులు స్వయం ఉపాధి అవకాశాలను పొందే విధంగా ముందడుగు వేస్తారని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, ఆర్థికంగా ఎదిగేందుకు మంచి అవకాశమని, సూచించారు.



### రిటైర్డ్ సీఐ హఠాన్మరణం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 07, (విజన్ ఆంధ్ర) : మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనిషా తండ్రి రిటైర్డ్ సీఐ లచ్చన్న సోమవారం హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్... బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లచ్చన్న పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

# ప్రజల చూపుకి మార్గం చూపుతున్న ఉచిత కంటి శిబిరం



కల్వకుర్తి, (విజన్ ఆంధ్ర) జూలై 8 : సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు కొనసాగుతున్నాయి. మూడవ రోజైన సోమవారం CKR ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సుమారు 700 మందికిపైగా ప్రజలు సందర్శించారు. 550 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 350 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. అలాగే కంటి శుక్లాల శస్త్రచికిత్సల కోసం 30 మందిని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, TASK-COO సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ – "ప్రతి ఒక్కరూ ఈ ఉచిత శిబిరం ద్వారా ప్రయోజనం పొందాలి. కంటి సమస్యలపై అవగాహన పెంచేందుకు శిబిరం నిర్వహిస్తున్నాం. ఎంపికైన వారికి రేపటి నుంచే శస్త్రచికిత్సలు ప్రారంభమవుతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, యూసఫ్ బాబా, మల్లయ్య, గణేష్, శ్రీపతి, శేఖర్, రవి, యాదయ్య, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మిర్యాలగూడ జులై 07 విజన్ ఆంధ్ర) : మిర్యాలగూడ రూరల్ ఎలాంటి అనుమతులు లేకుండా మూసి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు ఈ సందర్భంగా రూరల్ ఎస్సై మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు ఆలగడపకు పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ఒక ట్రాక్టర్ ఇసుక నింపుకొని వస్తూ పోలీసులు చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాలీ అక్కడే వదిలేసి ఇంజన్ తో పారిపోయాడు అట్టి ట్రాక్టర్ ట్రాలీకి ఎటువంటి నెంబర్ లేనందున పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా ఆలుగడప గ్రామానికి చెందిన డ్రైవర్ కత్తుల జగన్ మరియు యజమాని ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని ట్రాక్టర్ సీజ్ చేసి మైనింగ్ పంపడం జరుగుతుందని తెలిపారు.

# 13 శాతం హెచ్ఆర్ఏ మంజూరు చేయాలి



స్టేషన్ ఘన్ పూర్, జులై 7 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ పరిధిలోని మున్సిపాలిటీ పరిధిలోని కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులకు 13 శాతం హెచ్ఆర్ఏ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ కోరారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి నుంచి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలలోని కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి 13 శాతం హెచ్ఆర్ఏ మంజూరు చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించి బోధనకు పరిమితం చేసినట్లయితే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించి విద్యా సంవత్సరం ఆటంకం లేకుండా కొనసాగడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బడిబాటలో ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ప్రభుత్వ విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగిందని, దాన్ని నిలబెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని, అందులో భాగంగా అన్ని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని, తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని సముద్రాల, ఇప్పగూడెం,అక్కపెల్లిగూడెం, రంగరాయిగూడెం, కోమటిగూడెం, తానేదార్ పల్లి, విశ్వనాథపురం, శివునిపల్లి, నమిలిగొండ గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదును పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోరుకొప్పుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి ముడిదె రాము, కోశాధికారి యం.పూర్ణచందర్, తాడూరి సుధాకర్, యం.డి ఖాదర్ పాష, బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### హోటల్లో అక్రమంగా నిర్వహించిన మద్యం పట్టివేత



మిర్యాలగూడ జులై 07విజన్ ఆంధ్ర) : మిర్యాలగూడ పట్టణం రవీందర్ నగర్ లో శబరిష హోటల్లో అక్రమంగా నిలువ ఉంచిన మద్యాన్ని మిర్యాల రూరల్ పోలీసులు స్వాధీన పరుచుకున్న. మిర్యాలగూడ రూరల్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ రవీంద్ర నగర్ రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో రోడ్డు పక్కన శబరిష హోటల్ నిర్వహిస్తున్న బాణాల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్న సమాచారంతో హోటల్ పై దాడి చేయగా అక్రమంగా నిర్వహించిన 31 బీర్ బాటిల్ 28 లీటర్ల వివిధ రకాల పేర్లు గల విస్కీ వాటిల్ అక్రమంగా కలిగి ఉండగా పంచనామా నిర్వహించి స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా సరే అక్రమంగా హోటల్లో మరియు కిరాణా దుకాణాల్లో మద్యం అమ్మకాలు జరిపితే సిట్టింగ్ ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి

గద్వాల జూలై 07 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం సమర్పించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలం గుర్తించి ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు ముకుందరావు, వెంకట్రావు, వెంకటేష్ గౌడ్, నాగరాజు, కే వెంకటేష్, జి వెంకటేష్, బలరాం, తిరుమల్, కృష్ణ, ధరూరు కృష్ణ, రాఘవ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ర్యాలంపాడు రిజర్వాయర్ నుండి కుడి కాలువకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





గద్వాల జూలై 07(విజన్ ఆంధ్ర) గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం పరిధిలో ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడి కాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మ తల్లి కి పూజలు నిర్వహించి నీటి విడుదల చేయడం జరిగినది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ర్యాలంపాడు రిజర్వాయర్ పంప్ హౌస్ ను ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందించే చేశారు.రైతులు సమన్వయంతో నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలి అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు వ్యవసాయానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ రైతు భరోసా, రైతు రుణమాఫీ, చేయడం వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా రైతులు పండించిన పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు విధంగా వరి కొనుగోలు కేంద్రాలను చేయడం జరిగినదని తెలిపారు.ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధం కావడం జరుగుతుంది, కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు గాని ఈ సంవత్సరం నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్ విజయ్, డి.వై రామన్న, శ్రీరాములు, రాముడు, విజయ్ రెడ్డి, సంఘం నర్సింహులు, తిమ్మప్ప, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణతో మాదిగలకు న్యాయం

- ఎమ్మార్పీఎస్ నాయకుడు కొజెంక్కి యాదయ్య
- చేవెళ్లలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



చేవెళ్ల జులై 07 (విజన్ ఆంధ్ర): ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరిగిందని చేవెళ్ల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొజెంక్కి యాదయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సందర్భంగా సోమవారం చేవెళ్ల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు కొజెంక్కి యాదయ్య హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో యేండ్లు మాదిగ వర్గీకరణ కోసం పోరాటం చేసినా ఫలితం లేకపోయిందని, ఎంతో గొప్ప చదువులు చదివినా తమ వర్గానికి కాకుండా వేరే వర్గానికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలు లభించాయని అందుకే ఎస్సీ వర్గీకరణ కావాలని డిమాండ్ చేశారని ఆయన గుర్తు చేశారు. గతం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకుండా పది సంవత్సరాలు కాలయాపన చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సి రిజర్వేషన్ కోసం కమిటీ ఏర్పాటు చేసి ఎలాంటి న్యాయపరంగా సమస్యలు తలెత్తకుండా, ఇబ్బందులు లేకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందని.. అందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు, ప్రజా ప్రభుత్వంలోని అందరు ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణకు సహకరించారని గుర్తు చేశారు. ఎస్సీలు ఓటు బ్యాంకు మాత్రమే కాదని, రాజ్యాధికారం చేపట్టే దిశగా అన్నింట అభివృద్ధి సాధించాలని ఐక్యంగా ఉంటూ నిరూపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని సంఘం సభ్యులతో కలిసి కేక్ చేశారు. ఒకరికి ఒకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గ ప్రసాద్, సుదర్శన్, అగ్రపల్లి సాయి, అశోక్, సాయన్న, సత్యనారాయణ, యాదయ్య, మాణిక్యం, శ్రీనివాస్, మహేందర్ వెంకటయ్య, మల్లేష్, నవీన్, ప్రకాష్, బాలు, సురేష్, అభిషేక్, ప్రవీణ్, శివప్రసాద్, సురేష్, దయాకర్, బుచ్చయ్య, సుధాకర్, బాల్ రాజ్, నరేష్, చేవెళ్ల రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

## వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

కారేపల్లి,జూన్ 07 (విజన్ ఆంధ్ర) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని దశలవారీగా నిరుపేద కుటుంబాలకు సహకారం ఉంటుందని సకాలంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లి ఫైల్ తండా తవిసిబోడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు.గేటు రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ సక్రు నాయక్ సతీమణి ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లు లేనినిరుపేదలైన లబ్ధిదారులందరికీ ఇళు నిర్మించి ఇస్తుందని, వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తిచేసుకోవాలని తెలిపారు.నిబంధనలకు అనుగుణంగానాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టిఇళ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు.ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృఢ సంకల్పంతో పని చేస్తుందని,అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ ఎం పిఒ రవీంద్ర ప్రసాద్,హౌసింగ్ ఏఈ నాగేందర్, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్,బానోతు రామ్మూర్తి నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ,అడ్డగోడ ఐలయ్య, ఎండి యాకూబ్ అలీ,మహిళా అధ్యక్షురాలు ఛాయాదేవి,హనీఫ్,ధారావత్ వినోద్ నాయక్,భీముడు నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జిమ్‌క్వీన్ జిమ్నాస్టిక్స్‌లో ది గాడియం స్కూల్‌కు పతకాలు

హైదరాబాద్, జూలై 07 (విజన్ ఆంధ్ర) : జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ఈవెంట్ 'జిమ్‌క్వీన్ 2025' రెండో ఎడిషన్ లో ది గాడియం స్కూల్ అద్భుతమైన ప్రదర్శనతో అత్యధిక పతకాలను సాధించి అగ్రస్థానంలో నిలిచిందని స్కూల్ డైరెక్టర్ కె.కీర్తి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన వివిధ అకాడమీలు, స్కూల్స్ నుంచి వచ్చిన దాదాపు 850 మంది యువ జిమ్నాస్ట్‌లు రిథమిక్ జిమ్నాస్టిక్స్, డ్యాన్స్ జిమ్నాస్టిక్స్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, ఫ్లోర్ రొటీన్స్ గ్రూప్ అక్రోబాటిక్స్ ఈవెంట్లలో తమ ప్రతిభను, అంకితభావాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు. సోమవారం జరిగిన ముగింపు వేడుకలో విన్నర్లకు మెడల్స్ అందజేసినట్లు చెప్పారు.

## ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన అనాథల హక్కుల సంస్థ అధ్యక్షులు బొక్క వెంకటయ్య



హైదరాబాద్, జూలై 07 (విజన్ ఆంధ్ర) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు అంజలి తెలంగాణ అనాథల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాథ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంద కృష్ణ మాదిగ, వారి కుటుంబం సభ్యులు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా పోగొట్టుకున్న 69 మొబైల్స్ రికవరీ

కుత్బుల్లాపూర్, జూన్ 7 (విజన్ ఆంధ్ర)బీ బాలానగర్ జోన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగిస్తున్నట్లు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి తెలిపారు. సోమవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బాధితులకు అందజేశారు.పోగొట్టుకున్న, చోరీకి గురైన 69 మొబైల్ ఫోన్లను (సుమారు రూ.15 లక్షల 20 వేల రూపాయల విలువగల) ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించినట్లు తెలియజేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 36, సనత్ నగర్ 23, బాలానగర్ 7, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు తెలిపారు.



# చర్లగూడ బ్రిడ్జిని పూర్తి చేయాలి..

## - మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు



చేవెళ్ల,జులై 07 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని చర్లగూడ గ్రామ బ్రిడ్జి పూర్తిచేయాలని గ్రామస్తులు.. మాల సంక్షేమ సంఘం నాయకులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ఏవో రాజశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు మాట్లాడుతూ... షాబాద్ మెయిన్ రోడ్ నుండి ఆస్పల్లి గూడ రోడ్డు చర్లగూడ నుండి చెరువు కట్ట వరకు రూ.9 కోట్ల మంజూరై మూడు సంవత్సరాలు గడుస్తున్న 30 శాతం పనులు కూడా పూర్తికాలేవన్నారు. అసంపూర్ణంగా ఉండడంలో జాప్యం ఏమిటి అని ప్రశ్నించారు. బ్రిడ్జి అసంపూర్ణంగా ఉండడంతో విద్యార్థులు, రైతులు, ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. బ్రిడ్జి పూర్తి చేసే విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్, సత్యనారాయణ మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆలేరులో అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించిన మంత్రి ఎమ్మెల్యే

తెలకపల్లి, జులై 7 (విజన్ ఆంధ్ర ) మండలంలోని ఆలేరు గ్రామంలో సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మెన్ వెన్నెల,తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించి ఘన నివాళి అర్పించారు అనంతరం ఊరేగింపుగా వెళ్లి సభా స్థలికి చేరుకున్నారు నేతలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు,ఆలేరు కాంగ్రెస్ నాయకులు వెంకటరమణ గౌడ్, వంశవర్ధన్ రావు,మాజీ ఎంపిటిసి ఈశ్వరయ్య,కరుణాకర్,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశ్రమంలో ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

### -తబిత ఆశ్రమానికి క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత.

### -బిజేపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి.

గోదావరిఖని జూలై-07 (విజన్ ఆంధ్ర) పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సోమవారం రామగుండం రైల్వేస్టేషన్ లోని తభితా ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసారు. ఆశ్రమ చిన్నారుల అవసరాల దృష్ట్యా, వారికి బియ్యం మరియు నిత్యావసర సరుకులతో పాటు నొట్ బుక్స్ అందజేయడం జరిగింది... ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి బీజేపీ పార్టీలో సేవా భావనకు నిలువెత్తు ఉదాహరణ అన్నారు.. ప్రజలలోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారం దిశ గా బిజేపి పార్టీ తరుపున నిరంతరం వారు కృషి చేస్తున్నారనీ అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ బిజేపి సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ,తోట కుమారస్వామి,అందె రాజకుమార్ చారి,జక్కుల నరహరి,సిలువేరు అంజి, కుడుముల సంజీవ్,కొసన సతీష్,బైరి తిరుపతి గౌడ్, ఆరేందుల లక్ష్మణ్,చిలువేరు కుమార్,జక్కన బాలు,బూడిద హర్ష,సిలారపు కళ్యాణ్ ఆశ్రమ నిర్వాహకులు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు...

## పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి ఘన స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షురాలు

కడప, జూలై 7 రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా కడపకు విచ్చేసిన సందర్భంగా కడప విమానాశ్రయంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి జిల్లా పార్టీ నాయకులు పూల బొకేతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆప్యాయంగా అందరినీ పలకరించారు



## టైక్వాండో విద్యార్థిని విద్యార్థులకు బెల్టు ప్రధానం చేసిన రాష్ట్ర టైక్వాండో జనరల్ సెక్రటరీ మాస్టర్ కే శ్రీహరి



అలంపూర్ జూలై 07(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ నందు తైక్వాండో శిక్షణ నేర్చుకుంటున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో జనరల్ సెక్రెటరీ మాస్టర్ కే శ్రీహరి జోగులాంబ గద్వాల జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ మాస్టర్ షేక్షావలి ఆచారి, శిక్షకులు కే సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఈ యొక్క బెల్టు ఎగ్జామినేషన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్, అయిజ టైక్వాండో సీనియర్స్ కే రమేష్ మాస్టర్, ప్రదీప్ సాగర్, నవదీప్ సాగర్, వెంకటేష్, మొదలగువారు పాల్గొనడం జరిగింది

# భారత సేవా సంఘం సౌజన్యంతో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ

## నోటు పుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## మునిశ్వరానంద స్వామీజీ

జనగామ జులై07 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా తరిగొప్పుల మండల కేంద్రంలో భారత సేవాశ్రమ సంఘం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల సుమారు 1100 వందల మంది విద్యార్థినీ విద్యార్థులకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల (పి.ఎం శ్రీ ) లో నోటు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దేవేందర్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ రామారావు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సేవాశ్రమ సంఘం తరపున మునీశ్వరానంద స్వామి ఇంతటి మహత్తర కార్యక్రమం చేయడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమాన్ని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరిగొప్పుల మండలం తీసుకురావడం వలన మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుస్తుంది అన్నారు ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి పై స్థాయిలకు ఎదిగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో అన్నారు పాఠశాలలో విద్యను అభ్యసించిన వారే అన్నారు కార్యక్రమం నిర్వహించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కు అభినందనలు తెలిపారు. భారత సేవాశ్రమ సంఘం చైర్మన్ మునిశ్వరానంద స్వామీజీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం తరిగొప్పుల మండలంలో చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఈ పుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులకు తోటి జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ విద్యకు దగ్గరగా ఉండాలని విద్యార్థి దశ అనేది భవిష్యత్తుకు ఒక పునాది లాంటిది అని ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు మీ జీవితాలను ప్రభావితం చేస్తాయని ఈ విలువైన సమయాన్ని చదువు కొరకు ఇప్పుడు ఉపయోగిస్తే భవిష్యత్తులో ఎంతో మంచి స్థాయిలో ఉంటారని తను చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకోవాలని ఈ చిన్న కార్యక్రమం చేస్తున్న అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జానకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్ ఏ ఎస్ ఐ రాజయ్య అప్స స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్ గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి టీజేయు ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదాద్రి భువనగిరి అధ్యక్షుడు షానూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కార్యదర్శులు చిలువేరు మహేందర్ సొంటెక్క కుమార్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తరిగొప్పుల జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








## జిటిఏ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వం

చేవెళ్ల,జులై 07 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జిటిఏ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిటిఏ జిల్లా అధ్యక్షులు ఎస్. నరసింహా హాజరై సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, బదిలీలతో కూడిన అన్ని క్యాడర్లలో ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిటిఏ ప్రభుత్వ ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుధాకర్ కార్యవర్గ సభ్యులు జి.వి. రమణ కుమార్, జె. రజినీకాంత్ రెడ్డి, బి. వీరన్న, టి. సునీత పాఠశాల ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగాఢ సానుభూతి తెలిపిన సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు

అలంపూర్ జులై 07(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం నౌరోజి క్యాంప్ గ్రామానికి చెందిన బి. రామకృష్ణ పాము కాటు తో స్వర్గస్తులైన విషయాన్ని అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు తెలుసుకుని గద్వాల ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్ళి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర నూతన రథసారథిని కలిసిన బోల్లం దివాకర్ గౌడ్

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర) జులై 8 భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన రథసారథిగా బాధ్యతలు స్వీకరించిన రామచందర్ రావును నేడు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ యువ నాయకుడు బోల్లం దివాకర్ గౌడ్. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యతనిచ్చే అవకాశముందని, పార్టీ బలోపేతానికి యువ నాయకులు సంస్థాగతంగా కృషి చేయాలనే సూచనలు రామచందర్ రావు ఇచ్చినట్లు దివాకర్ గౌడ్ తెలిపారు. పార్టీ విజయానికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

రేగొండ జులై 7 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రానికి చెందిన పోడేటి చిన్న సమ్మయ్య అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దశదిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్ర పాఠానికి నివాళు అర్పించిన బీజేపీ రేగొండ గ్రామ బీజేపీ నాయకులు ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యుల కు 25 kg ఇచ్చినారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పెండ్యాల రాజు మండల ప్రధాన కార్యదర్శ తూర్పటి మల్లేష్,మండల ఉపాధ్యక్షులు ఎర్రబాటి శివ కృష్ణ ఎస్టి మోర్చా జిల్లా నాయకులు బానోతు రాజేందర్ బూత్ అధ్యక్షులు పున్నం రఘు. చల్ల విక్రమ్. అంబటి రాజు కుమర్ తదితరులు వున్నారు

## వేములవాడ మునిసిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



వేములవాడ జులై 7 (విజన్ ఆంధ్ర) శాత్రాజుపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి ఈ రోజుకి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. పద్మశ్రీ మందకృష్ణ 60 వసంతలో అడుగు పెట్టిన సందర్భంగా బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్ మాదిగ, సంఘం అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉప అధ్యక్షులు సంఘ స్వామి, బిఆర్ఎస్ నాయకులు ఎండి సలీం, గుడిసె పూరుషోత్తం, కొమురయ్య, క్రాంతి కుమార్, దోమకొండ మహేందర్, గుడిసె, లక్ష్మీ రాజాం, లింగంపల్లి కిరణ్ వివిధ కుల సంఘాల పెద్దలు మరియు మాదిగ కుల బంధువులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధు బాబు కి సమ్మె నోటీస్ అందించిన ఆశా కార్యకర్తలు



అలంపూర్ జులై 07(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తలు సోమవారం ప్రభుత్వ హాస్పిటల్ లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధు బాబు కి ఈనెల తొమ్మిదవతారీఖు రోజున జరిగే దేశ వ్యాప్తిక సార్వత్రిక సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు చేస్తున్న సేవలు ప్రజలకు చాలా ఎనలేని సేవలు చేస్తున్నారని కారోనా టైంలో కూడా వ్యాధికి ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారని అటువంటి వారికి పనికి తగ్గ పారితోషకం ఇవ్వడం లేదని వీరిని ప్రభుత్వం గుర్తించకపోవడం దుర దుష్ట కర్మణి అన్నారు. ఈ మండలంలోని కార్మికులు ఆశ కర్త్ కార్యకర్తలు అందరూ కలిసి 9వ తారీఖు రోజు శాంతినగర్ లో జరిగే సమ్మెకు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి లక్ష్మన్న, సిపిఎం పార్టీ సభ్యుడు కృష్ణ, ఆశా కార్యకర్తలు సుజాత, అనితమ్మ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి



గద్వాల జులై 07 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం సమర్పించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలం గుర్తించి ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు ముకుందరావు, వెంకట్రావు, వెంకటేష్ గౌడ్, నాగరాజు, కే వెంకటేష్, జి వెంకటేష్, బలరాం, తిరుమల్, కృష్ణ, ధరూరు కృష్ణ, రాఘవ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు

### న్యూ గీతాంజలి, కాకతీయ మెమోరియల్ స్కూల్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి

### బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

అలంపూర్ జులై 07 (విజన్ ఆంధ్ర) : జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ కి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో రెండు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంలపై వినతిపత్రంను ఇవ్వడం జరిగింది. అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం తుంకుంట గ్రామ సమీపంలో విద్యార్థులతో వస్తున్న రెండు బస్సులు ఎదురెదురు రావడంతో రోడ్డు వెడల్పు లేక, డ్రైవర్ల ఓపిక లేని తనంతో తృటిలో ప్రమాదం తప్పిపోయింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ, ఐజ మండలంలోని తూముకుంటకు వెళ్లే మార్గంలో ప్రవేట్ స్కూల్ బస్సులు టక్కర్ కావడం అంటే దానికి కారణం డ్రైవర్ల నిర్లక్ష్యం, యజమానుల నిర్లక్ష్యమని అన్నారు.

ఒకవేళ ఈరోజు జరగరానిది ఏదైనా జరిగి పిల్లలకు ఆక్సిడెంట్ అయ్యి ఉంటే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు.? కేవలం వ్యాపారం కోసమే బస్సులను ఊర్లోకి పంపి విద్యార్థులను గొర్రెల్లాగా దాంట్లో కుక్కుకొని తీసుకరావడం రావడం దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రైవేట్ పాఠశాలల యజమానుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రైవేట్ బస్సులకు ఫిట్నెస్ లేదు, పర్మిట్ లేదు, ఇన్సూరెన్స్ లేదు, బస్సులో అద్దాలకు జాలిలు ఏర్పాటు లేదు. ఓవర్ స్పీడ్ తో వస్తుంటే కూడా అరికట్ట పరిస్థితి లేదు.

సీట్లకు మించి విద్యార్థులను నిలబెట్టుకొని తీసుకొని వస్తున్నారు. దీన్ని అరికట్టాలని అధికారులకు ఫిర్యాదు చేస్తే కృష్ణవేణి స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డి గుండా లాగా డ్రైవర్స్ ని పెట్టి విద్యార్థి సంఘాల పైకి దాడికి ప్రేరేపించడం అంటే ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలు ఎంత బరితెగిస్తున్నారో ఈ జిల్లాలోని తల్లిదండ్రులు గమనిస్తున్నారని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్ల పైన ఎమ్ఈఓ లు పర్యవేక్షణ చేయడం లేదు. డిఇఓ పర్యవేక్షణ చేయడం లేదు.

ఇప్పటికే జిల్లాలో బుక్కుల పేరుతో, దుస్తుల పేరుతో, ఫీజుల పేరుతో కోట్ల రూపాయల్ని దోచుక తింటూ భారీగా దోపిడీ అవినీతి కి పాల్పడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితిలో ప్రైవేటు స్కూల్లో యజమాన్యాలు ఉన్నాయని తెలిపారు. స్కూళ్లలో సదుపాయాలు లేవు, నాణ్యమైన విద్య లేదు. విద్యార్థుల లేని టీచర్లు, నాసిరకమైన విద్యను అందిస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లా తాగుతున్నారని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన కూడా చర్యలు తీసుకోకపోవడం మరి దేనికి సంకేతమో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల కృష్ణ రెడ్డి, మహేష్, మహాదేవ్, రంగస్వామి, నరసింహ, శీను, తదితరులు పాల్గొన్నారు.